# స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యం

**ఎమ్మెల్యేలు బడేటి చంటి, పత్సమట్ల ధర్మరాజు**

**పెన్ పవర్ -- ఉంగుటూరు । సెప్టెంబర్ 04** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉంగుటూరు నియోజకవర్గంలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలని ఏలూరు ఎమ్మెల్యే, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బడేటి చంటి, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు నిర్ణయించారు. శుక్రవారం ఏలూరులో ఇరువురు ఎమ్మెల్యేలు సమావేశమై స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించారు. గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలను సమన్వయపరచి ముందస్తు ప్రణాళికతో ఎన్నికలకు సిద్ధం కావాలని నిర్ణయించారు.
కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను



ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
ఉంగుటూరు నియోజకవర్గంలోని అన్ని స్థానాల్లో కూటమి విజయమే అజెండాగా సమష్టిగా పనిచేసి కూటమి సత్తాను మరోసారి చాటాలని సమావేశంలో నిర్ణయించారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి


# వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి





**వడ్డి రఘురామ్ నాయుడు.**

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. సెప్టెంబర్ 04:**పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం పుల్లయిగూడెం గ్రామంలో డా.వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. విగ్రహం చేతులు, కాళ్ళను, తలను ధ్వంసం చేసి బీరు సీసాలను పెట్టారు. ఈ దుశ్చర్యను నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు తీవ్రస్థాయిలో ఖండించారు. విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ శ్రేణులు ఆందోళనకు దిగారు. విగ్రహానికి పాలాభిషేకం చేసి, దుండగులను అరెస్ట్ చేయాలని గ్రామంలో మెయిన్ రోడ్డుపై బైఠాయించారు ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ నాయుడు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానాయకుడు వైఎస్సార్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఆయన్ని అభిమానించే వారు కోట్లలో ఉన్నారన్నారు. రాజశేఖర్ రెడ్డిని ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని గుర్తుచేశారు.ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడి విగ్రహాన్ని ఈ విధంగా ధ్వంసం చేయడం అత్యంత బాధాకరం. వైఎస్సార్ గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, కార్మికులు, బలహీన వర్గాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశారన్నారు. గ్రామంలో వైస్సార్ అభిమానులు రెండు రోజుల క్రితం వైఎస్సార్ వర్ధంతి చేశారని, దీంతో కొంతమంది దుండగులు ఓర్వలేక విగ్రహాన్ని అదేరోజు రాత్రి ధ్వంసం చేశారన్నారు. చేతులు, కాళ్ళు విరగ్గొట్టి బీరు బాటిల్స్ పెట్టారన్నారు. అటువంటి ప్రజా నాయకుడి విగ్రహాన్ని ధ్వంసం చేయడం కేవలం ఒక విగ్రహంపై జరిగిన దాడిగా కాకుండా, ప్రజల అభిమానాన్ని మరియు ప్రజాస్వామ్య విలువలను అవమానించే చర్యగా భావిస్తున్నామన్నారు.. ఒక నాయకుడి విధానాలపై రాజకీయంగా విమర్శలు ఉండవచ్చు, భిన్నాభిప్రాయాలు ఉండవచ్చు. కానీ ప్రజా ఆస్తులను, మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేయడం మాత్రం ఏ విధంగానూ సమర్థనీయం కాదన్నారు. అత్యంత నీచంగా ప్రవర్తించారని,. ఇది అత్యంత హేయమైన చర్య అన్నారు. ఇలాంటి పిరికిపంద చర్యలు మానుకోవాలన్నారు. జనసేన పోస్టర్ కు కన్నం పడితే కేసులు పెడుతున్న పోలీసులు ఇంత పెద్ద ఘటన జరిగితే పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ ఘటనకు ఎవరు బాధ్యులైనా వారిని వెంటనే గుర్తించి, పూర్తి స్థాయిలో విచారణ జరిపి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు, వ్యక్తిగత ప్రయోజనాలకు తావులేకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలి ఘటనకు సంబంధించిన ఆధారాలను సేకరించి, బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసులు వెంటనే ఈ ఘటనపై కేసు నమోదు చేసి దాడి చేసిన దుండగులను అరెస్ట్ చేయాలన్నారు. లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ధ్వంసమైన వైఎస్సార్ విగ్రహాన్ని వెంటనే పునరుద్ధరించి, పరిసర ప్రాంతాన్ని శుభ్రపరిచి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. విగ్రహం ఉన్న ప్రాంతంలో అవసరమైన లైటింగ్, సీసీ కెమెరాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించడంతో పాటు ప్రజా ఆస్తుల పరిరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు..ఈ



కార్యక్రమంలో నియోజవర్గ స్థాయి నాయకులు, మరియు పట్టణ, మండల, నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆరుళ్ళ గ్రామంలో ఘనంగా నూతన ఆలయ శిలా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం.





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. సెప్టెంబర్ 04** ఆరుళ్ళ గ్రామంలో శ్రీ గణపతి, శ్రీ సుబ్రహ్మణ్య, అభయ ఆంజనేయ స్వామి సహిత శ్రీ కనకదుర్గాదేవి నూతన ఆలయ శిలా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవతల ఆశీర్వాదాలు పొందారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు వేద ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలు సమర్పించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎన్డీఏ నాయకులు,
పార్టీ కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు.


# లోటస్ హై స్కూల్' ప్రిన్సిపాల్ శ్రీమతి బి. దేవి ప్రియకి ప్రతిష్టాత్మకమైన పురస్కారం



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. సెప్టెంబర్ 04.**విద్యాబోధనలో అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తూ, విద్యార్థుల సర్వాంగీణ వికాసానికి కృషి చేస్తున్న 'లోటస్ హై స్కూల్' ప్రిన్సిపాల్ శ్రీమతి బి. దేవి ప్రియకి ప్రతిష్టాత్మకమైన పురస్కారం లభించింది.
రాజ్ న్యూస్ తెలుగు ఆధ్వర్యంలో నిర్వహించిన "బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్ – 2026" కార్యక్రమంలో లోటస్ స్కూల్స్‌కు "ఎక్సలెన్స్ ఇన్ హోలిస్టిక్ స్కూల్ ఎడ్యుకేషన్ అవార్డు" వరించింది. విద్యా రంగంలో లోటస్ స్కూల్ అందిస్తున్న విశేష సేవలను, విద్యాబోధనా పద్ధతులను మరియు ప్రిన్సిపాల్ శ్రీమతి బి. దేవి ప్రియ నాయకత్వ పటిమను గుర్తించి ఈ అవార్డును ప్రధానం చేశారు. బొలిశెట్టి రాజేష్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ విద్యాసంస్థలు విద్యార్థులకు నాణ్యమైన చదువుతో పాటు నైతిక విలువలను, సగర్వమైన భవిష్యత్తును అందిస్తున్నందుకు గానూ ఈ గౌరవం లభించింది.
ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ శ్రీమతి బి. దేవి ప్రియ కి మరియు కరస్పాండెంట్ బొల్లిశెట్టి రాజేష్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ పురస్కారం తమపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో విద్యార్థుల సమగ్ర వికాసానికి మరిన్ని ఉత్తమ కార్యక్రమాలు చేపడతామని ప్రిన్సిపాల్ తెలిపారు.



# ప్రత్తిపాడులో ఘనంగా శ్రావణ వరలక్ష్మి వ్రతం.





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. సెప్టెంబర్ 04.**ప్రత్తిపాడులోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో శ్రావణ వరలక్ష్మి వ్రతం శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారు విచ్చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎన్డీఏ నాయకులు, పార్టీ కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, అమ్మవారికి ప్రత్యేక పూజలు, వ్రత కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, ఆసుపత్రుల్లో సమస్యలు పరిష్కరించాలి





**చింతూరు, కూనవరం, ఎటపాక మండలాల్లో ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి సుడిగాలి పర్యటన**

**చింతూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 4:**చింతూరు, కూనవరం, ఎటపాక మండలాల్లో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, ఆసుపత్రులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి శుక్రవారం సుడిగాలి పర్యటనలో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, రోగులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చింతూరు మండలం బొడ్డుగూడెం గ్రామంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించిన చైర్మన్ పాఠశాలలోని తరగతి గదులు, మెస్, వంటశాల, డ్రైనేజీ, బాత్‌రూమ్‌లు, తలుపులు, కిటికీలు, ఆటస్థలాన్ని పరిశీలించారు. వంటశాల పైకప్పు పూర్తిగా దెబ్బతినడం, బాత్‌రూమ్‌ల తలుపులు పాడవడం వంటి సమస్యలను గుర్తించారు. విద్యార్థులను ఆహార మెనూ గురించి అడిగి తెలుసుకుని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం భద్రాచలం ఏరియా ఆసుపత్రిని సందర్శించిన ఆయన రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు సూచించారు. ఏడుగురాళ్లపల్లి గ్రామంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ పాల్గొనాలని, శారీరక దృఢత్వం కోసం యోగా చేయాలని సూచించారు. విద్యార్థుల నుంచి ఆహార మెనూ వివరాలను కూడా తెలుసుకున్నారు. ఎటపాక మండలం లక్ష్మీపురం పీహెచ్‌సీని పరిశీలించిన చైర్మన్ వైద్యాధికారులతో మాట్లాడారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. వైద్యాధికారి విధుల నిర్వహణపై వచ్చిన ఫిర్యాదుపై అధికారులతో చర్చించి, విధుల్లో నిర్లక్ష్యం ఉంటే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, అవసరమైతే మరో వైద్యాధికారిని నియమించాలని సూచించారు. కూనవరం మండలం నరసింగుపేటలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన విద్యార్థులతో సమావేశమై సమస్యలను తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాల్లో కలుపు మొక్కలు అధికంగా ఉండటంతో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. మోటార్ పనిచేయకపోవడం, వసతి గృహాల్లో ఫ్యాన్లు పనిచేయకపోవడం, బాత్‌రూమ్ తలుపులు పాడవడం, డ్రైనేజీ సమస్యలను విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. అనంతరం కోతులగుట్ట గ్రామంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార మెనూను తెలుసుకున్నారు. నూతన కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని, వచ్చే జూన్ నాటికి నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. పర్యటన అనంతరం చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి రంపచోడవరం ఎస్టీ కమిషన్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ పర్యటనలో కూటమి నాయకులు, గిరిజన నాయకులు కొండ్ల విజయ్ సాగర్ రెడ్డి, కత్తుల వెంకట రమణ రెడ్డి, నామాల శ్రీనివాసు, నోముల రామారావు, తమ్మినేని రామారావు, గేదె శ్రీను తదితరులతో పాటు సంబంధిత ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజా రవాణా అధికారి గా ఎం.యు.వి. మనోహార్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 4:**తూర్పుగోదావరి జిల్లా ప్రజా రవాణా అధికారి గా ఎం.యు.వి. మనోహార్ శుక్రవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌లోని డి.పి.టి.ఓ. ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు.మనోహార్‌కు ప్రజా రవాణా రంగంలో అనుభవం ఉంది. గతంలో రాజమహేంద్రవరం అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ (కమర్షియల్)గా విధులు నిర్వహించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని రాజోలు, అమలాపురం, కాకినాడ డిపోలలో డిపో మేనేజర్‌గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం కాకినాడ డి.పి.టి.ఓ.గా విధులు నిర్వహిస్తూ, బదిలీపై తూర్పుగోదావరి జిల్లా డి.పి.టి.ఓ.గా నియమితులై బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా మనోహార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రయాణికులకు మరింత మెరుగైన ప్రజా రవాణా సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా బస్సు సర్వీసుల నిర్వహణ, సమయపాలన, ప్రయాణికుల భద్రత, సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. డిపోల పనితీరును మెరుగుప రచడంతో పాటు ప్రయాణికుల నుంచి వచ్చే సూచన లు, ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి అధికారులు, డిపో మేనేజర్లు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, ప్రయాణికులకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. సంస్థ ఆదాయాభివృద్ధి, బస్సుల సమర్థవంతమైన నిర్వహణ, సిబ్బంది సేవా సామర్థ్యం పెంపు వంటి అంశాలకు కూడా ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.అంతకు ముందు రాజమహేం ద్రవరం, గోకవరం, కొవ్వూరు, నిడదవోలు డిపో మేనేజర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పుష్పగుచ్చాలు అందజేసి మనోహార్‌కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డి.పి.టి.ఓ. కార్యాలయ సిబ్బంది టి. మల్లేశ్వరరావు, కె.వి.హెచ్. రావు, బి. శివకుమార్, ఎ.వి. స్వామి, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, వివిధ అసోసియేషన్ ప్రతినిధులు, ఇతర సిబ్బంది పాల్గొని డిపిటివో మనోహర్ కు శుభాకాంక్షలు తెలిపారు.



# ఈనెల 7న కాపు కళ్యాణ మండపం భవన నిర్మాణానికి శంకుస్థాపన

**మీడియా సమావేశంలో నగర కాపు సంక్షేమ సంఘం నాయకులు వెల్లడి**




**రాజమహేంద్రవరం:**గత నాలుగు దశాబ్దాలుగా నగరంలో కాపు కళ్యాణ మండపం కోసం ఎదురు చూసిన నగరంలో కాపు సామాజిక వర్గాల కల సాకారమవుతుంది. ఇందుకు సంబంధించి నగర కాపు సంక్షేమ సంఘం నాయకులు రామినీడి మురళి, అల్లూరి శేషు నారాయణ, ఇతర కాపు నాయకులు స్థానిక ప్రెస్ క్లబ్ లో శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా రామినీడి మురళి మాట్లాడుతూ, నగరంలోని కాపు సామాజిక వర్గాలకు కళ్యాణ మండపానికి స్థలం కేటాయించాలని ప్రజాప్రతినిధులు, అధికారులను కోరుతూ వస్తున్నామన్నారు, ఎట్టకేలకు కూటమీ ప్రభుత్వంలో రూరల్ మండలం బొమ్మూరు జిల్లా కలెక్టరేట్ వద్ద కూటమి ప్రభుత్వం 30 సెంట్లు స్థలం కేటాయించిందన్నారు. ఈ స్థలంలో ఈ నెల 7వ తేదీన ఉదయం 10 .24 గంటలకు కాపు కళ్యాణమండపం నిర్మాణానికి శంకుస్థాపన జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ కు చెందిన రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందన్నారు. కాపు కళ్యాణ మండపం స్థలం కేటాయింపు, నిధులు మంజూరు, పాలనా పరమైన అనుమతులు రావడంలో రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ ఎంపీ పురందరేశ్వరి, జిల్లా కలెక్టర్, కీర్తి చేకూరి, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ల సహకరించారన్నారు. నగరంలోని అన్ని కాపు వర్గాలను కలుపుకొని ఈ భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తామన్నారు. 20 24 ఎన్నికల్లో కుటమి నాయకులు ఇచ్చిన హామీ సంతోషంగా ఉందని, ఇందుకు సహకరించిన వారికీ కృతజ్ఞతలు తెలిపారు. నగరంలో ఏ సామాజిక వర్గం ఆధిక్యత కలిగి ఉంటుందో ఆ వర్గానికి మేయర్ సీటు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కాపునాడు జిల్లా అధ్యక్షుడి గా పిల్లా బాబిని నియమించారు. ఈ సమావేశంలో నగర కాపు సంఘం నాయకులు దొండపాటి సత్యంబాబు, చిక్కాల బాబులు, ఎం వీరబాబు, డాక్టర్ వట్టి గంగా కిషోర్, జక్కంపూడి అర్జున్, గుదె రఘు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మల్రిపాలెంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**చిన్నారులకు బహుమతులు.. పాల ఉట్టి పోటీల్లో యువత సందడి**



**గంగవరం, పెన్ పవర్ సెప్టెంబర్ 4:** మల్రిపాలెం గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. పల్లాల ఈశ్వరరెడ్డి గురుశిష్యులు పల్లాల వెంకటలక్ష్మి, యూత్ కమిటీ లీడర్ పల్లాల బలరామకృష్ణరెడ్డి (గణేష్ కృష్ణ) ఆధ్వర్యంలో ఈ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలకు గ్రామస్తులు, గ్రామ పెద్దలు, మహిళలు, ఆడపడుచులు, చిన్నారులు, యువతతో పాటు పలువురు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా చిన్నారులకు ప్రత్యేకంగా బిస్కెట్లు, చాక్లెట్లు, డ్రింక్స్ పంపిణీ చేశారు.వేడుకల్లో భాగంగా నిర్వహించిన పాల ఉట్టి కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాల ఉట్టిని కొట్టేందుకు యువత ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. పాల ఉట్టిని కొట్టిన కార్తిక్, శ్రీను, శివ, మణి, లక్ష్మణ్‌లను యూత్ కమిటీ సభ్యులు అభినందించారు.విజేతలకు గణేష్ కృష్ణ మనీ స్పాన్సర్ చేయగా, గ్రామ పెద్దలు పాత మస్సీబ్, సత్తిబాబు, అర్జున్ రావు చేతుల మీదుగా ప్రైజ్ మనీ అందజేశారు. ఈ సందర్భంగా విజేతలను గ్రామస్తులు అభినందించారు.

# వచ్చే స్థానిక ఎన్నికల్లో బహుజనులు పోటీ పడాలి



- ఈ నెల 9న విజయవాడలో బీఎస్పీ రాష్ట్ర సదస్సు
- మీడియా సమావేశంలో బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు బందెల గౌతమ్ కుమార్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 4:**వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలు (బహుజనులు) బహుజన సమాజ్ పార్టీ తరఫున పోటీ చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బందెల గౌతమ్ కుమార్ పిలుపు నిచ్చారు. స్థానిక అంబేద్కర్ భవన్లో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బి ఎస్ పి శ్రేణులతో సమావేశం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు పట్నాల విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్లో అంటే ప్రభుత్వాలు మారినా పాలకులు మారిన పాలనా తీరంతా బహుజనల పై దమనకాండ మాత్రం ఆగడం లేదన్నారు. గత వైసిపి జగన్ ప్రభుత్వానికి, నేటి చంద్ర బాబు కూటమి ప్రభుత్వానికి తేడా లేదని రెండు ప్రభుత్వాల్లో ను బహుజనులపై అత్యాచారాలు హత్యాకాండలు జరిగాయని రెండు ప్రభుత్వాల తీరు ఒకటేనని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి పోలీసులతో హత్యాకాండలు చేయిస్తుందని అన్నారు. ప్రస్తుత రాష్ట్రంలో బహుజనులు భయం భయంగా బతుకు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే 2029 ఎన్నికల కన్నా ముందే జరిగే స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి బహుజన ప్రజలు తమ ఓటుతో గట్టి గుణపాఠం చెబుతారని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఎస్పి పార్టీ సన్నద్ధతపై ఈనెల 9వ తేదీన విజయవాడలో బహిరంగ సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ సదస్సుకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి, అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున బహుజనులు, పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వంలో కల్తీ మద్యం కేసులో మృతుల కుటుంబాలకు, కూటమి ప్రభుత్వంలో జరిగిన కల్తీ పాలు మృతుల కుటుంబాలకు న్యాయం జరగలేదని రెండు ప్రభుత్వాల తీరు దొందు దొందు గానే ఉందన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఉండి ఆకివీడు లో శాసనసభ స్పీకర్ ఆర్ ఆర్ ఆర్ దళితపేట చుట్టూ 144 సెక్షన్ విధించి పోలీసులతో అక్రమ కేసులు, అరెస్టులు బనాయించడం ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన పట్నాల విజయ్ కుమార్, లక్ష్మణరావు, గుమ్మపు చిత్ర సేన, జాన్ మోషే , మాతా సుబ్రహ్మణ్యం ఏలూరి అశోక్ కుమార్, ఇసుకపల్లి రాంబాబు, వెంకటరత్నం రమేష్, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల గుప్ప ఘటనపై సీఎం స్పందించాలి

**రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్టిఐ వింగ్ కార్యదర్శి తగరం రాంబాబు**



**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,సెప్టెంబర్ 4 ;**గొల్ల గుప్ప గ్రామానికి చెందిన చిన్నారి మడివి జమీల మృతి చెందటం, పలువురు విద్యార్థులు స్పృహ కోల్పోయిన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తక్షణ స్పందించాలని రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్టిఐ వింగ్ కార్యదర్శి తగరం రాంబాబు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలవరం జిల్లా ఏటపాక మండలం గొల్ల గుప్పాలో జరిగిన ఘటన అత్యంత విషాదకారం, ఆందోళనకరం అని అన్నారు. ఆదివాసి గ్రామాల్లో కనీస వైద్య సదుపాయాలు లేకపోవడం ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు అందుబాటులో లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. చిన్నారి మడివి జమీల ప్రాణాలు కోల్పోవడం పలువురు విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురై స్పృహ కోల్పోవడం వెనక వాస్తవాలు ఏమిటో సమగ్ర విచారణ జరిపి ఈ ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చట్టపరంగా కట్టిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మృతురాలు మడివి జమీల కుటుంబాన్ని ఆదుకొని 20 లక్షలు నష్టపరిహారం అందించి, స్పృహ కోల్పోయిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. గొల్ల గు ప్ప గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల లో వెంటనే ఆశ వర్కర్లు ,ఏఎన్ఎంలు నియమించి అవసరమైన మందులు, అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఆదివాసీ గ్రామాల్లో శాశ్వత వైద్య సదుపాయాలు అందించి వారి ఆరోగ్యం, ప్రాణాల పట్ల ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. నైతిక బాధ్యత వహిస్తూ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# శ్రామిక భవనం నిర్మించాలని కోరుతూ వర్షంలో శ్రామికులు నిరసన

**నగర భవన నిర్మాణ సంఘాల సమైక్య ఆధ్వర్యంలో దీక్ష**




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 4:**గత రెండున్నర సంవత్సరా లుగా నిలిచి పోయిన శ్రామిక భవన నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, అధికారులు

పూర్తిచేయాలని నగర భవన నిర్మాణ సంఘాల సమైక్య అధ్యక్షుడు బొజ్జా రామకృష్ణ డిమాండ్ చేశారు. శ్రామిక భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ తో శుక్రవారం క్వారీ ఏరియా మధ్యలో నిలిచిపోయిన భవన నిర్మాణం వద్ద జోరు వానలో ఆయన శ్రామికుల తో కలిసి నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని, కార్మికుల, శ్రామికుల పట్ల ప్రభుత్వ, ప్రజా ప్రతినిధుల, అధికారు ల నిర్లక్ష్య వైఖరిని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో శ్రామిక భవనం నిర్మాణం కోసం కోటి రూపాయలు నిధులు మంజూరయ య్యాన్నారు. వాటిలో రూ.65 లక్షలతో బేస్మెంటు, పిల్లర్స్ వేయగా, అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు శ్రామిక భవన నిర్మాణానికి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ రూపంలో గ్రహణం పట్టిందన్నారు. పోట్టకూటి కోసం కష్టపడే కార్మికులకు, శ్రామికులకు రాజకీయా లను అంటగట్టడం తగదన్నారు. నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు రాజకీయ కక్ష కట్టి నిధులు ఉన్నప్పటికీ భవన నిర్మాణాన్ని పూర్తి చేయడం లేదని, అధికారులకు అడ్డు తగులుతున్నారని విమర్శించారు. పుష్కరాలు వస్తున్న క్రమంలో వందల కోట్లతో రాజమండ్రి అభివృద్ధి చెందుతుందని, నగరం రూపురేఖలు మారుతుందని చెబుతున్న ఎమ్మెల్యే శ్రామిక భవనాన్ని నిర్మించకపోవడం వెనుక శ్రామికులు, కార్మికుల పట్ల వివక్షత ప్రదర్శిస్తున్నారని

విమర్శించారు. కార్మికులు, శ్రామికుల కార్యకలాపాలకు నీడ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్వ నిధులకు సంబంధించి ఇంకా రూ.35 లక్షల నిధులు నిల్వ ఉన్నాయని కనీసం వాటితో నైనా స్లాబ్ వేయాలని, లేదంటే రేకుల షెడ్ అయినా వేయాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే నగర ఎమ్మెల్యే కక్షపూరిత వైఖరిని, అధికారుల నిర్లక్ష్య వైఖరిని రాజధానిలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి , కార్మిక శాఖ మంత్రుల దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఈనెల 21వ తేదీన 10 యూని యన్ల కి చెందిన 500 మంది కార్మికులతో చలో అమరా వతి కార్యక్రమం చేపడతా మని తెలిపారు. ఈ దీక్షలో కార్మికులు నవుడూరి అప్పారావు, మీసాల గణేష్, సిరిగిరి రాజశేఖర్, కందిరీగుల నరేష్, పాలపు రాంబాబు , భాషా, బులుసు నాగేశ్వరరావు, అక్కా బత్తుల శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే నెల 4న తరుణి తరంగణి సాంస్కృతి కోత్సవం




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 4:**వచ్చే నెలలో జరగనున్న దసరా ఉత్సవాలను పురస్కరించుకొని నగరంలోని కాలేజీ విద్యార్థినీలకు, మహిళలకు

తరుణి తరంగణి పేరుతో సాంస్కృతిక ఉత్సవం నిర్వహిస్తున్నామని టి. తులసి తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్లో శుక్రవారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ, సాంస్కృతిక నగరం పేరు నిలబెట్టే విధంగా స్థానిక ఆర్ట్స్ కళాశాలలో మహిళలకు సంబంధించి జానపద, భరతనాట్య నృత్యాలు, పెయింటింగ్, కార్టూన్లు వంటి 18 రకాల సాంస్కృతిక కార్యక్ర మాలను నిర్వహిస్తు న్నామన్నారు. ఈ ఉత్సవాల్లో సుమారు రెండు వేలమంది విద్యార్థినిలు, మహిళలు పాల్గొంటారని ఆశిస్తున్నా మన్నారు. ఈ సందర్భంగా ఉత్తమంగా వచ్చిన మొదటి మూడు బహుమతులతో పాటు, పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు బహుకరిస్తా మన్నారు. వివిధ కళ రంగాల్లో మహిళల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాల ను నిర్వహిస్తున్నామని తులసి తెలిపారు. ఈ సందర్భంగా లోగో ఆవిష్కరించారు ఈ సమావేశంలో నవీన కుమారి, స్వేచ్ఛ, సౌమ్య, ప్రియమణి, విజయ శ్రీ తదితరులు పాల్గొన్నారు.ద

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




**జీలుగుమిల్లి ,పెన్ పవర్, సెప్టెంబర్ 4;** శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు వంకా వారి గూడెం గ్రామంలో వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల నందు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీకృష్ణుని పూజ విద్యార్థులు గోపికలు మరియు బాలకృష్ణుడు వేషాధారణలతో గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. సాయంత్రం ఉట్టికొట్టే సంబరాలు అత్యద్భుతంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేదుల జనార్ధన రావు, ఎడ్లపల్లి శేషగిరి, జీలుగుమిల్లి మాజీ ఉపసర్పంచ్ బొంతు రవితేజ, బొంతు రామకృష్ణ, బొంతు నాగరాజు, కూరాకుల రామాంజనేయులు, వి కామేశ్వరి, అమల ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కి సమగ్ర నివేదిక అందించాలి

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- ప్రభుత్వ ఆసుపత్రి సందర్శన



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 4:**పెరుగుతున్న రోగుల రద్దీకి అనుగుణంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు, వైద్య పరికరాలు, రోగుల సౌకర్యాలను మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అధికారులను ఆదేశిం చారు. ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన పనులు, పరికరాలు, మౌలిక వసతులపై 10 రోజుల్లో సమగ్ర నివేదిక అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం ఆయన సందర్శించి రోగులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలోని మౌలిక వసతులు, వైద్య సేవలు, రోగుల రద్దీ, పరికరాల అవసరాలు, అభివృద్ధి పనులపై వైద్యులు, అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షించారు. సి ఎస్ ఆర్ నిధులు, ఎంపీ ల్యాడ్స్, ప్రత్యేక గ్రాంట్లు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నిధుల అవకాశాలను వినియోగించుకోవాలని చర్చించారు. సీఎసార్ సుమారు రూ.3 కోట్ల నిధులు సమీకరించే అవకాశాలను పరిశీలిస్తున్నామని, ప్రజాప్రతినిధుల ద్వారా ప్రయత్నిస్తామని తెలిపారు. ఖాళీగా ఉన్న పోస్టులు, కొత్త నియామకాలు, నోటిఫికేషన్ల అంశాలపై అధికారులతో ఆయన చర్చించారు. కూటమి నాయకులు, ఆసుపత్రి వైద్యులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## శాఖల మధ్య సమన్వయం అవసరం

- కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 4:**పుష్కరాల ఏర్పాటులలో అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయం అవసరమని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఆర్ఎంసి, జలవనరులు, ఆర్ అండ్ బీ, విద్యుత్, పర్యాటక, దేవాదాయ, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. ప్రతి శాఖ చేపట్టాల్సిన పనులకు స్పష్టమైన గడువులు నిర్ణయించి, పనులు ప్రజలకు తెలిసేలా పారదర్శకతతో చేపట్టాలన్నారు. పనుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు ఒకరికొకరు సమాచారాన్ని పంచుకుంటూ పుష్కరాలు ప్రశాంతంగా, అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ముగుస్తాయన్నారు. లక్షలాది మంది భక్తులు ఒకేసారి తరలివచ్చే మహా క్రతువులలో ఏ ఒక్క శాఖ విఫలమైనా మొత్తం వ్యవస్థపై ఆ ప్రభావం పడుతుందన్నారు. ప్రతి అధికారి మిగతా శాఖలలో జరుగుతున్న పనులపైన కూడా కనీస అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పుష్కరాల కోసం రూపొందించే కార్యాచరణ ప్రణాళిక భవిష్యత్ అవసరాలకు కూడా ఉపయోగపడేలా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రస్తుతం ఉన్న నిర్మాణాలకు నష్టం వాటిల్లకుండా చేపట్టిన పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలన్నారు. సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరం కోసం రహదారికి గ్రామస్తుల శ్రమదానం

- సోకులగూడెంలో గుంతలు పూడ్చి రహదారి మరమ్మతులు




**రంపచోడవరం, పెన్ పవర్ సెప్టెంబర్ 4:** రంపచోడవరం మండలం సోకులగూడెం గ్రామంలో జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా వైద్య శిబిరం కోసం గ్రామ గిరిజనులు, యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి శ్రమదానంతో గ్రామ రహదారిని బాగు చేసుకున్నారు. రాజమహేంద్రవరం ఎల్ఐసీ డివిజన్ మేనేజర్ సత్యనారాయణ సాహూ ఆధ్వర్యంలో, గోకవరం ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ డి.వి. సూర్యనారాయణ పర్యవేక్షణలో సోకులగూడెం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించనున్న విషయం తెలుసుకున్న గ్రామస్తులు, వైద్యులు మరియు ఎల్ఐసీ సిబ్బంది గ్రామానికి సులభంగా చేరుకునేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు.గ్రామానికి వెళ్లే రహదారిపై పెద్దఎత్తున గుంతలు, తప్పులు ఏర్పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామ గిరిజనులు, యువకులు శ్రమదానంతో రహదారిని శుభ్రపరిచి గుంతలను పూడ్చారు. రహదారిపై ఏర్పడిన కుంటలు, గుంతల్లో మట్టిని నింపి వాహనాలు సాఫీగా వెళ్లేందుకు వీలుగా చేశారు.ముఖ్యంగా కల్వర్టు సమీపంలో వర్షాల కారణంగా ఏర్పడిన బురద, గుంతలను మట్టితో నింపి కార్లు, ఇతర వాహనాలు ప్రయాణించేలా రహదారిని సిద్ధం చేశారు. వైద్య శిబిరానికి హాజరయ్యే వైద్యులు, ఎల్ఐసీ సిబ్బంది మరియు ఇతర వాహనాలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గ్రామానికి చేరుకోవాలనే ఉద్దేశంతో గ్రామస్తులు స్వచ్ఛందంగా ఈ శ్రమదానం చేపట్టారు.గ్రామ ప్రజల ఐక్యత, సేవాభావం ఈ సందర్భంగా ప్రతిబింబించిందని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రజలకు ఆరోగ్య సేవలు అందించే వైద్య శిబిరం విజయవంతం కావడానికి గ్రామస్తులే ముందుకు వచ్చి రహదారిని బాగు చేసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎల్ఐసీ ఏజెంట్ మృత్యుంజయరావు, దుర్గాప్రసాద్, ఎంపీటీసీ ఎన్. పాపారావు, పీసా ఉపాధ్యక్షురాలు ప్రేమలత, చిన్నారావు, విద్యా కమిటీ చైర్మన్ నాగేశ్వరరావుతో పాటు గ్రామస్తులు, యువకులు పాల్గొని శ్రమదానం చేశారు.

## నేడు సోకులగూడెంలో ఎల్ఐసీ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు

ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీకి ఏర్పాట్లు



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ సెప్టెంబర్ 4:** భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) 70వ వసంతాల వారోత్సవాల సందర్భంగా రంపచోడవరం మండలం సోకులగూడెం గ్రామంలో సెప్టెంబర్ 5వ తేదీన మెగా హెల్త్ క్యాంపును నిర్వహించనున్నట్లు గోకవరం ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ డి.వి. సూర్యనారాయణ తెలిపారు.ఎల్ఐసీ 70వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ శిబిరంలో వివిధ రకాల ఆరోగ్య పరీక్షలను నిర్వహించి, అవసరమైన రోగులకు వైద్యుల సూచనల మేరకు ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా మెరుగైన చికిత్స పొందే అవకాశం ఉంటుందని, అందువల్ల సోకులగూడెం గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు కూడా ఈ మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని బ్రాంచ్ మేనేజర్ డి.వి. సూర్యనారాయణ కోరారు.సెప్టెంబర్ 5న నిర్వహించే ఈ ఉచిత వైద్య శిబిరానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




## పెన్షన్,నగదుతోపరారైనపెద్దమట్టపల్లి పంచాయతీ అగ్రికల్చర్,అసిస్టెంట్



-స్థానిక ఎంపీటీసీ పూనెంప్రదీప్ కుమార్

**వి.ఆర్. పురం పెన్.పవర్.సెప్టెంబర్.4** మండలంలోనిపెద్దమటపల్లి పంచాయతీలోఅగ్రికల్చర్, అసిస్టెంట్,గాపనిచేస్తున్నవారు,తమ్మాయిపేట గ్రామానికిచెందిన19మంది పెన్షన్,దారులనగదును,ఒకటోతారీఖున వారితోబయోమెట్రిక్,ద్వారా తంబువేపించి,సొమ్ముఇవ్వకుండారెండురోజులు తర్వాతఇస్తానని,చెప్పివెళ్లి పోవడంజరిగిందని, పెన్షన్,బాధితులు నాలుగురోజులుగా ఎదురు చూస్తున్నప్పటికీ,పెన్షన్,పంపిణీచేయక పోయేసరికి,అనుమానంవచ్చిస్థానికఎంపీటీసీపూనెం ప్రదీప్,కుమార్,దృష్టికితీసుకురాగానేరుగాగ్రామాన్నిసందర్శించి,పెన్షన్,రానిబాధితులతోమాట్లాడి తేఅసలునిజంబయటికి,వచ్చిందని,ఉన్నతస్థాయి అధికారులుతక్షణమే పెన్షన్,బాధితులకుతిరిగిపెన్షన్ సొమ్మును,ఇప్పించాలని,వారు డిమాండ్ చేశారు. ఈపెన్షన్ సొమ్ము మొత్తం94 వేలరూపాయలుగా తేలిందని,తెలిపారు.ఇటువంటిసంఘటనలుమరొక సారిజరగకుండా చర్యలుతీసుకోవాలని,అధికారులనుకోరారు.ఇదిఒకటే కాకుండాచాలామంది రైతుల దగ్గరసబ్సిడీఇంజన్లు ఇప్పిస్తానని,ఒక్కొక్కరి వద్ద 10వేలరూపాయలుతీసుకోవడం జరిగిందని,వారికి కూడాతగినన్యాయంచేయాలని,డిమాండ్ చేశారు. ఇకనైనా ఇటువంటి సిబ్బందిని,తక్షణమే సస్పెండ్ చేసి,మరొక సారి ఇలా జరగకుండా చర్యలుచేపట్టా లనివారు కోరారు.ఇకనైనా జిల్లా కలెక్టర్,స్పందించి, తగుచర్యలుచేట్టాలని,కోరారు.ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్,తుర్రంబాబురావు, చిక్కాలపద్మారావు,ముసురు భూపతి, పండాసుబ్బారావు, ముసురురామారావు,పెన్షన్, బాధితులుగ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు


## గర్భిణులను ప్రోటీన్ కిట్లు పంపిణీ చేసిన మాజీ ఎంపీ మార్గాని భరత్




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 4:** గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో మహిళా సంక్షేమానికి వై ఎస్ జగన్ కృషి చేశారని మాజీ ఎంపీ, వైసిపి జాతీయ అధికార ప్రతినిధి, సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మార్గాని భరత్ రామ్ గుర్తు చేశారు. స్థానిక వివి గార్డెన్స్‌లో మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో శుక్రవారం 300 మంది గర్భిణులకు సామూహికంగా సీమంతం నిర్వహించి తల్లి, బిడ్డ ఆరోగ్య పరిరక్షణకు ప్రోటీన్ కిట్లు పంపిణీ చేసారు. .

ఈ సందర్భంగా మార్గాని భరత్ మాట్లాడుతూ త్వరలో జరిగే కార్పొరేషన్ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి కృషిచేస్తారన్నారు. ఈవీఎం ఎమ్మెల్యే నగరాన్ని సర్వనాశనం చేస్తున్నారని అభివృద్ధి పేరుతో తాము చేసిన పనులను ఆనవాళ్లు లేకుండా చేస్తూన్నారని ఆరోపించారు. సందర్శకులతో కళ కళ లాడే కంబాలచెరువు పార్కు దుస్థితి ని నగర ప్రజలు ఆలోచించాలని కోరారు. నగరంలోని గర్భిణుల సంపూర్ణ ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రోటీన్ కిట్లతో పాటు చీర, గాజులు అందచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రాజశేఖర్, పరమేశ్వరరావు, మార్గాని నాగేశ్వరరావు, వాసంశెట్టి గంగాధరరావు దాసి వెంకట్రావు, మహిళా నాయకులు పోలు విజయలక్ష్మి, మార్తి లక్ష్మి, అనంతలక్ష్మి, వట్టికూటి కృష్ణవేణి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## టేకులబోరులో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి





-ఉట్టి కొట్టడానికి పోటీపడ్డ యువత

**కూనవరం,పెన్ పవర్ సెప్టెంబర్4.** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కూనవరం మండలంలోని ప్రతి గ్రామంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.భక్తి శ్రద్ధలతో యువత,గ్రామస్తులు పాల్గొన్నారు. మండలంలోని టేకులబోరు గ్రామంలో శ్రీకృష్ణ యూత్ మరియు యాదవ సంఘం పెద్ద బండారు శివయ్యఆధ్వర్యంలో జన్మాష్టమి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి.గ్రామంలోని మెయిన్ రోడ్డులో ఉట్టి కొట్టేందుకు ఏర్పాటు చేశారు.చిన్న,పెద్ద అనే తేడా లేకుండా అందరూ ఉట్టిలోని కొండను కొట్టేందుకు ఒకరిపై ఒకరు పోటీ పడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు.యువకులు కేరింతలతో,భజనలతో వాతావరణాన్ని భక్తిమయం చేశారు.నీళ్లను ముఖంపై కొడుతున్న,తడిసినా లెక్కచేయకుండా ఉట్టి అందుకోవడానికి యువత చూపిన ఉత్సాహం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు,చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.

## జగ్గంపేట హ్యాపీ చిల్డ్రన్ స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 4:** జగ్గంపేట-గుర్రపాలెం రోడ్ తులా కాంప్లెక్స్ లో చిల్డ్రన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణ, గోపికమ్మల వేషధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నకిరెడ్డి నాగేశ్వరావు మాట్లాడుతూ శ్రీకృష్ణాష్టమి విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారన్నారు.

ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులతో ఉట్టి కొట్టించారు. విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

